బ్రాఁకుచు నేరివా రొసఁగు పాయసభక్ష్యము లారగించిసు
శ్రీకులుగాగ వారినొసరించెదవట్టి గిరీశ పుత్రికా!

5. కడుపున కన్నమే తినని గర్భదరిద్రుఁడు తల డ్రికష్టముల్
వడిమెటులో మహారజత పర్వత మెుందు గడింపఁజాలెనా
పిడికెడు ద్రవ్యమిట్లు వ్యయపెట్టుచు నుందు వనీవు ప్రేమతోన్
గుడిపైయుంట ముద్దుకొడుకున్ నిను నేమన జాలఁడీశుఁడున్.

6. ఓయి వెనకయ్య నీపూజ సేయఁజేయ
నీమెడదలోన కరుణజనించెననుము
ఈయనలఁచియు నేమి మాకీయఁగలవు
హేయవిఘ్నమ్ములా! యవే యీయవలదు.

7. ముదురుపిల్లకాయ కుదురదీడునుజోడ
టన్న చింతనీకు నున్నగాదె
పెండ్లిలేదుకూర్మి పెండ్లామునన్ లేదు
నీవె సుఖుడవయ్య దేవదేవ.

8. ఏనిక మోముతో బూనెనే మొనగాడు
కుదురైన మఱుగుజ్జు కుఱ్ఱవాఁడు
పాలేటిపసిపాప పగగొన్న బయకారి
పండ్లూడిపోయిన బ్రహ్మచారి
వడకు గుబ్బలిరాచ వారికూరిమిమన్మఁ
డెలగోలురాకాసి కులముసూడు
కుంకబొజ్జకుగాలి డిండి ద్రిండులగట్టి
కొన్నట్టి తోల్దొల్త జన్నిగట్టు
గండెలుకస్వారి పచరించు దండికాతు
పిండియుండాళ్ల మెక్కుడి తిండిపోతు
కలుముల నొసంగి నిరతమ్ము గాచుకొఱకు
నతనికియ్యవె నానమస్యల శతమ్ము

---

## టక్కులాడి. (అభూతకల్పన.)

పి. వి. సత్యనారాయణమూర్తి రాజుగారు.

ప్రతినెలఁబడి దినములకును ప్రకటింపబడు త్రైపక్షికము.

సం॥ చందా 5-0-0. విడిప్రతి 2-5-7.

| | | |
|---|---|---|
| సంపు ౧ | భావనామ సం॥ఆషాఢ శు. అమావాస్య. జూలై నెల | సంచిక ౧ ౫. |

త్వరపడుడు. మంచితరుణము. ఆలస్యము ఆశాభంగమే.

ఈమానవ ప్రపంచము నందు నల్లులవలన బాధలు పడనివారు వెయ్యికొక్కరైన నుండెదరా యని మా సందేహము. నల్లులచే బాధపడువారికి మా మందమోఘముగ పనిచేయును, ఎన్నియో వేల సంవత్సరముల నుండి హిమాలయా రాశీ పర్వతప్రాంతముల యందు తపస్సు చేసిన యోగిపుంగవులచే కనిపెట్టబడినది. దీనిని లోపలకు సేవించిన యెడల యీజన్మమున కిక నల్లుల బాధ యుండదుకదా పైగా వారుస్వర్గసౌఖ్యమును త్వరలో చవిచూచెదరు.

తగ్గింపు వెల రు 2-8-9. అసలుధర 6-0-0.

వర్తకులకు మంచికమీషన్ యివ్వబడును.

ది ఆల్ ఇండియా బగ్ ప్రూఫ్ కంపెనీ
చిన పెంటలపాలెం.

హెచ్చరిక:—విల్లువ్రాసికొని, ఇనూరుచేసిన మూడు నెలల అనంతరము మా మందు సేవిం

చుట మంచిదని మా హెచ్చరిక.

షరా:— ఒకసీసా కొనువారికి దోమల నుండి రక్షింపబడు విధముకూడా అచ్చువేయించి పంపబడును.

(సరిక్రొత్తకూర్పు. కొలది ప్రతులుమాత్రమే)

అనేక శతాబ్దములనుండి గుప్తముగా నుంచ బడిన "తలతిక్క శతకం" యీనాటికి టీకాతా త్పర్యసహితం అచ్చయినదని తెల్పుటకు మేమెంతయు సాహసించుచున్నాము. ఏవిధమైన ప్రతి ఫలమును కోరకయే దీని గ్రంథకర్తలు విమర్శకాసింహ, వ్యాకరణ భల్లూక, కవితామార్జాల అవకతవకల అంబయ్యగారు మాకచ్చొనరించు కొనుటకీ మహాగ్రంథ మిచ్చినందుకు వారికీమే మెంతయు కృతజ్ఞులము.

వెల కాపీ ఖరీదు. 3-8-0.

వి. పి. ఖర్చులు 0-12-0.

వలయువారు:—

శూన్య గ్రంథాలయము

వెర్రిగుంటలపాలెం.

ఈపుస్తకమును బ్రహ్మచారులు వృద్ధులు చదువకూడదు కాన సరియైన Bonafide certificates తో ఆర్డరు పంపవలెను.

## కావలెను.

1. ది నిరో అమెరికన్‌లాండ్రీలో ఐరనింగ్ & వాషింగు మనుష్యులు కావలెను. వేతనములు వారివారి పనలు చూచి నిర్ణయించబడును. రెండువందల రూపాయలు రొఖసొమ్ము ధరావతు అవసరము.

ది నిరోఅమెరికన్ లాండ్రీ,

తోడేళ్లపల్లి.

2. అస్ఖలిత బ్రహ్మచారిగా నున్న రొక అరువది వత్సరముల నిండు యవ్వనములోనున్న యువకునకు కొకవధువు కావలయును. రు 60,000 డబ్బు గసించుటచే ధనము వృథాచేయుట యెందుకని వివాహ మాడుచున్నాడు. వరుడు ధృతరాష్ట్రుని సహాధ్యాయిఅగుటచే వధువేమి చేయుచున్నదియు తెలియదు. కనుక యీతరుణమును జ్ఞానులైనవారు పోగుట్టుకొనవద్దని మా ప్రార్థన, వధువుఫోటో అవసరం.

వివరములు కోరువారు.

బాక్సు నెం 377734 C/o టక్కులాడి.

## గొప్ప అదృష్టపరీక్ష.

రాబోయే ప్రపంచయాత్రా స్పెషలు ట్రైనుకు ధనము సంపాదించుకొనుడు.

రు 50,000 లు గ్యారంటీగా యీయబడును. సీలుజవాబు కవరు "టక్కులాడీ" తో నుంచ బడినది.

1. ............ ము. ఒకవూరు
2. ... × ... × లి. ఒకపక్షి
3. ............ మ. ఒకదేవుని పేరు
4. క ......... న. ఒకలోహము
5. ............ టి. మరియొక పక్షిపేరు
6. ............ ల-ర ఒక భూతము
7. ............ గ. ఒకపువ్వుము

మాదిరి:— మొదటిమాట చూడుడు. నాలుగు ఖాళీ గీతలును చివర ము అన్నదియు నున్నది. ఒకపట్నము పేరు అనివున్నది. చెన్నపట్నము అని వ్రాసిన సరిపోయినది. ఇటులనే మిగిలిన ఆరును అతి సునాయాసముగా వ్రాసి ధనవంతులు కండి.

రూల్సు:— ఒక్కొక్క జవాబునకు రు 1/- ప్రవేశ రుసుము చెల్లించ వలెను. వలసినరును ముకట్టి ఒక్కొక్కరెన్ని జవాబులైనను పంపవచ్చును. ఎక్కువ జవాబులు పంపు వార్కి

రు. 10,000 యిచ్చుటకు సిద్ధంగా నున్నాము. సీలుజవాబుతో సరిపోవు సమాధానముల కేబహుమతు లీయబడును. ఈవిషయములో మేనేజరుకు సర్వాధికారము కలదు.

ది లక్ష్మీకుటీరమని డిస్ట్రిబ్యూటింగు కంపెనీ
గంవళ్ల పాలేరు.

(డిటెక్టివులకు పేరు తెచ్చుకొనుటకు గొప్ప అవకాశము. పట్టుకొనువారికి మెడల్సు.)

మొన్నరాత్రి బొజ్జకలెక్టరుగారింట్లో వంటలక్క తన 16 యేండ్ల కూతురితోను, కలెక్టరుగారి తాలుకు ఆరువేలరూపాయల వస్తువులతోను మాయమయినది. కలెక్టరుగారి పెద్దబ్బాయి కూడా కనబడుటలేదు. వారిని పట్టుకొనువారికి గొప్పబహుమాన మీయబడును.

పారిపోయినవారి వివరములు ఫొటోలు వలయువారు,

బాక్సు నెం 377/34
C/O టక్కులాడి.

## అగ్నిహోత్రము.

ఇదియొక మాసికము.

ఇందు బ్రహ్మాండ మయిన విషయములు చర్చించబడును. ఆధునిక, పూర్వకవుల ఘూటైన వ్యాసములు, పద్యములు, చూడగానే వెర్రెత్తించే బొమ్మలు ప్రకటింపబడు తూంటాయి. మాదిరి పత్రికకు 0-3-0 బిళ్లలు పంపిన ఉచితముగా పంపెదము. ఈపత్రిక కీపత్రికయే సాటి. ఇది పద్నాలుగు లోకములు తిరుగునుగాన వర్తకులిందులో ప్రకటనలు చేసిన మంచిలాభమును పొందుదురు.

విడిప్రతి 0- 1-11
సం॥ చందా 8-17-18
విదేశములకు 2-18-17

N. B:— 1. ఏజంట్లకు మంచి కమీషన్ యీయబడును.

2. మూడుసంవత్సరముల చందా ఒకేమారు పంపువారికి పత్రిక ఉన్నన్నాళ్లు ఉచితముగా పంపబడును.

అగ్నిహోత్రి కార్యాలయం,
పిచ్చిపాలెం.

## సంపాదకీయం.

### ఏకాదశ గ్రహము.

ఒకప్పుడు కాకపోతే యింకొకప్పుడైన పాపందశమగ్రహమని పిలువబడుతున్న జామాతవలన లాభం వుండకపోదని చెప్పక తప్పదు. ఆవేళకి తలనొప్పిగా వుందంటె అమృతాంజనమే నాబజారినుండి తెచ్చిపెడతాడు. కాని యీఏకాదశగ్రహంవల్ల కలలోనైనా లాభంలేదు. అయితే యీగ్రహం సాధారణంగా అందరుజాతకాల్లోను వుండదు. వంటబ్రాహ్మణుల్ని దిక్కులేని పూర్వసువాసినుల్ని, తాటాకు కొంపలు కట్టుకున్నవాళ్ళని గోతులోదింపడంలో ఫస్టు. సాధారణంగా యీగ్రహం ప్లీడర్లయొక్కయు Official Receiver కోర్టుగుమాస్తాలయొక్కయు జాతకచక్రంలో పడిందంటే బాగా యోగిస్తుంది. ఒకచిత్రం ఏమిటంటె వెలిగే దీపాన్ని చూచి పండనకుని భ్రమపడే కీటకంలాగ యీగ్రహంవల్లో తలమాపినవాళ్ళు పడుతూంటారు.

ఎదో ఘరానా మనిషి కదాఅని పైనిచెప్పినవాళ్లీ గ్రహం దగ్గర డబ్బు దాచుకుంటారు. పత్రిం అదియేమీ వుండదు. ఈఘరానామనిషి పెళ్ళానికి వస్తువులు చేయించో, బావమరిదిపేరు భూములు కొనో డబ్బుదాచుకున్న వాళ్ళకిలాకేత్వం, దాక్కొమ్ము చెప్పి పొమ్మంటాడు. అంతగా తలములిగి వుంటే యేపెద్ద మొత్తానికో Half sheet దాఖలు చేస్తాడు.

ఇంకొక రకం ఏదో పెద్దవుద్యోగంలో వున్నా నంటం పదిమంది దగ్గిర డబ్బువాడటం చివరకి ఆయనకూడా Half sheet దాఖలు చేయటం, ఎవళ్లేనా కనబడి "ఇదేం పనోయి" అంటె అబ్బే నేను వూరికే ప్రొటెక్షన్ కోసం పెట్టాను. బాకీలు మెల్లిగా తీర్చుకుంటామని, అని శెలవిస్తారు.

ఇది ఏకాదశ గ్రహాల తంతు. మీరెవరో మా పాఠకు లిదివరకే గ్రహించి వుంటారు—

N. B. ఇందులో ఒకరకానికి మెక్ క్యూజ్ వుంది. ఎవరికేనా ఎవరేనా జామీనుంటె ఆవొక రుపారిపోయిన నాకు జామీనున్న ఆయనఆస్తి పాడి ఐ. పి. డిక్ లేర్ చేస్తే అది ఖర్మం అనుకోవలసిందే.

## సారస్వతానుబంధం.

మా చిన్నకథ:—

### ఇంటాబయటా.

ఒక శాస్త్రిలుగారు పురాణం చెపుతున్నారు. ప్రసంగవశాన్ని బ్రాహ్మణులు పుచ్చకాయలు తినకూడదని చెపుతున్నారు. ఆవుపన్యాసం శాస్త్రిలుగారి భార్యారత్నం వినటం తటస్థించింది. ఇంటికొచ్చాక ఆవిడ కూరయేమి వండలేదు.

"కూరయేమీ వండలేదే" అన్నారు.

"ఏమీలేందే ఏమొండేది?"

"ఏమీలేకపోవటం యేమిటి మన దొడ్లో పుచ్చకాయలేమైనాయి ?"

"ఇవాళ పురాణంలో పుచ్చకాయలు బ్రాహ్మలు తినకూడదని చెప్పారుకా"

"పురాణంలో పుచ్చకాయలు తినకూడద న్నానుకాని మనదొడ్లోవాటికేం"

'అహోక్'

గమనిక:—ఇటువంటి స్వకల్పితములైన కథలను మాకుపంపువారికి మంచిబహుమతు లీయబడును. ట. సం.

## టక్కులాడికిస్పెషలు.

యజమాని:—ఏమిరా వెధవా పనికిమాలినలగ్గిపెట్టె తెచ్చావు.

నౌఖరు:—మంచిదే తెచ్చానండీ. తెచ్చేముందు వెలుగుతాయో వెలగవో అని వెలిగించి తెచ్చాను.

భోజనప్రియుడనే ఒక లంబోదరుడు కాఫీ హోటలుకు యజమానితో పందెంవేసి సాయంకాలం ఆరుగంటలికి ఒకపాతిక మైసూరపాకులు, రెండుడజన్లు రవ్వదోసెలు, ఒకడజనుపూరీలు బంగాళాదుంపకూర, తొమ్మిది కప్పుల కాఫీ పుచ్చుకుని పందెం గెల్చాడు. వాళ్లింట్లోవున్న రంగారావు కాఫీహోటలులోవుంటే అంటాడు "ఒరేయి యీసంగతి మా నాయనమ్మతో చెప్పకేం. రాత్రి భోజనం పెట్టదు."

## వార్తలు.

చలచిత్రంపాలెం,
30-6-35.

గద్దెమెక్కి అతి బాల్యవివాహాలు రద్దుచెయ్యాలని హోరాహోరీగా దెబ్బలాడిన చంచలరావు పంతులుగారు ఆరుసంవత్సరములు ప్రాయముగల తమ కుమార్తెకు ఇంట్లో తల్లిపోరు పడలేక యానామునందు వివాహము చేసిరని తెలియపర్చుటకు మేమెంతయు సంతసించుచున్నాము.

కోటిపల్లి,
15-5-35.

అంతవరకు బ్రాహ్మణ మతములోనుండి సోషల్ రిఫార్మర్సయిన పదిమంది పెద్దలు యీరో

77

జన వారిలో వారు కాస్మాపాలిటన్ డిన్నర్ పార్టీ చేసుకొనిరి.

నిర్భాగ్యపుప్పాడి.
24-4-35.

నిశానీ పద్దుగారున్నూ, దూళ్లపున్న మేనల్లుడు చాట్లప్పయ్యగారు మీ గ్రామంలో పంచాయితీబోర్డు ప్రెశిడెంటుగా యెన్నుకొనబడిరి. వారి ఓట్లు—556, ఎదిరి 555.

## వింతలు విశేషాలు.

1 ఆరూ మూడులో మూడూ ఆరు పోతే రెండూ యేడని కొత్తగా రిసెర్చి స్కాలరు ననిపించుకున్న ప్రొఫెసరు సుబ్బారాయుడుగారు కనిపెట్టిరి.

2 మొన్న సంవత్సరం ఐతలపాలెంలో ఒకనిమ్మచెట్టుకు ఒకేసారి రెండువందల నారింజకాయలు, ఒకవంద బత్తాయికాయలు, రెండువందల పంపరపనాసకాయలు కాసినవట.

3 అత్త పగులగొడితే మట్టికుండ, కోడలు పగులగొడితే కొత్తకుండ" అని శ్రీమతి సాహిత్యమ్మాళ్లి మిస్ గారు ప్రాక్టికల్ గా తెలుసుకున్నారు.

మేష్టరు:—ఒరేయి రాముడూ శరదృతువు యే నెలలో వస్తుందిరా?

రాము:—జనవరి నెలలో వస్తుందండి.

మేష్టు:—ఛా వెధవ. ఎవరుచెప్పారు.

రాము:—కాదు చూడండి. మేనెల "టక్కులాడిలో వుంది చూడండి.

మేష్టు:—ఏదీ చూడనియి.

రాము:—చదువుతాను వినండి. "జనవరి రెండవ వారమొచ్చింది... నాడు శరత్కాలము అగుటచే వెన్నెల పిండారబోసినట్లుండెను.

లుబ్ధాగ్రేసర చక్రవర్తియని పేరొందిన సుబ్రహ్మణ్య శ్రేష్టిగారి కుమారుడు సినీమా స్టార్ "..." ని పెండ్లాడతానని తండ్రిని భయపెట్టి రు 5000 పుచ్చుకున్నారు. ఆసందర్భంలో ఆయన తమ స్నేహితులకు టీపార్టీ చేయుచున్నారు.

నాంటికల్ ఆలమనాక్ ధర్మమా అనిఅంతా సిద్ధాంతులై డబ్బుకి మూడు పుంజీల పంచాంగాలమ్ముతున్నారు.

తనకూతురిపెండ్లి స్థిరపరుస్తానని శ్రీపతి రంగయ్యగారి దగ్గర ఘాఘరు దామోదరయ్యరు. 50 లు కాజేశాడు. ఇప్పటికి టిఖాణాలేదు.

టక్కులాడియందు ప్రకటన రేట్లు.

| | |
|---|---|
| పూర్తి పేజీ...... | 6—0—0 |
| అరపేజీ ...... | 18—0—0 |
| పావుపేజీ ...... | 40—0—0 |
| 2½" × 2½"...... | 90—0—0 |

Edited, Printed and Published By
C. M. G. Subba Rayan at the
C. M. G. Powr Printing
works., S. V. P. Pet,
Burrathirugudupudi

నెరజాణ పత్రికా సంపాదకులకు.

ఆర్యా,

క్రిందటి మాసాంతమునందు నేను చెన్నపట్నము మెయిలులో ప్రయాణము చేయుచుంటిని. పైనిచెప్పిన పత్రిక నాతోటి ప్రయాణీకునియొద్ద చూచి చదివితిని. తిరిగి అటువంటి పత్రిక కొనదమన్న నాకు లభ్యము కాలేదు. తమ కార్యాలయమున కాపత్రిక స్వీకారముకొఱకు వచ్చిన యెడల నాకొకసారి పంప ప్రార్థితుడను.

ఇట్లు,
పి. వి. సత్యనారాయణమూర్తి.